JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 12-02-2026
Medchal - Malkajgiri | Thursday 12-02-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 257
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 257 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను


మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com



## ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి




- ప్రపంచంలోనే మేటి నగరాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు
- 2047 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యం

జయభేరి, మధిర :

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతు న్నప్రజాస్వామ్య పండుగలో

2 లో

## సోమాజిగూడ వైశ్యరాజ్ జువెలరీ షోరూమ్ ప్రారంభం



- మొట్టమొదటిసారిగా 16వ బ్రాంచ్ న నగరంలో.
- 22 క్యారెట్ బంగారు ఆభరణాలపై 6% తరువుకే ఆభరణాలు

జయభేరి, సోమాజిగూడ :

ప్రముఖ ఆభరణాల సంస్థ వైశ్యరాజు హైదరాబాద్ నగరంలో మొట్టమొదటి జువెలరీ షోరూంను అందుబాటులోకి తెచ్చింది. సోమాజిగూడలో ఏర్పాటు చేసిన షోరూంను సినీనటి కాజల్ అగర్వాల్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటివర కు ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్ననలు

2 లో

## రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం



- రేవంత్ రెడ్డి సర్కార్ కు బ్రహ్మరథం
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

జయభేరి, కమాన్ పూర్ :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం ఉదయం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆయన పలువురు కాంగ్రెస్

2 లో

# ట్రయాంగిల్ ఫైట్ లో గెలుపు ఎవరిది

*తెలంగాణ మున్సిపల్ ఎన్నికల క్లైమాక్స్ మొదలైంది. పార్టీలు జారీ చేసిన బీ-ఫారాలు ఒకరికి దక్కితే, ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించారంటూ పలువురు నేతలు స్వతంత్రులుగా జెండా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,700 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నప్పటికీ, ఇంకా 12,900 మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో మెజారిటీ అభ్యర్థులు ప్రధాన పార్టీలకు చెందిన రెబల్స్ కావడం గమనార్హం. గెలుపు గుర్రాల కంటే, ప్రత్యర్థి గెలుపును అడ్డుకునే ఓట్ల చీలిక వ్యూహంతో వీరు ముందుకు వెళ్తుండటం పార్టీల గెలుపు అవకాశాలను దెబ్బతీసేలా ఉంది.*




2 లో



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 11 :

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల క్లైమాక్స్ మొదలైంది. పార్టీలు జారీ చేసిన బీఫారాలు ఒకరికి దక్కితే, ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించారంటూ పలువురు నేతలు స్వతంత్రులుగా జెండా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,700 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నప్పటికీ, ఇంకా 12,900 మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో మెజారిటీ అభ్యర్థులు ప్రధాన పార్టీలకు చెందిన రెబల్స్ కావడం గమనార్హం. గెలుపు గుర్రాల కంటే, ప్రత్యర్థి గెలుపును అడ్డుకునే ఓట్ల చీలిక వ్యూహంతో వీరు ముందుకు వెళ్తుండటం పార్టీల గెలుపు అవకాశాలను దెబ్బతీసేలా ఉంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ సమస్య అత్యధికంగా కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని భావించిన ఆశావాహులు టికెట్ ఆశించారు.

## జీడీపీలో వైజాగ్ ఫస్ట్




2 లో

- రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం ప్రతి ఐదేళ్ల కూ రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు
- ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాలన్నీ రీషెడ్యూలు
- గత పాలనలో పాలకులు 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారు

జయభేరి, విశాఖపట్టణం :

ఏపీ ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం లెక్కలు విడుదల చేసింది. విశాఖపట్నం టాప్ ప్లేస్‌లో నిలిచింది. సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం ప్రతి ఐదేళ్లకూ రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలకు తలసరి ఆదాయం ప్రతీక అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయంలో విశాఖపట్నం అదరగొట్టింది.. మొదటి స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా స్థూల ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచింది.

## 'డిజిటల్ అరెస్ట్' పేరుతో రూ. 1.07 కోట్ల మోసం




2 లో

- ఢిల్లీ ముఠాను పట్టుకున్న హైదరాబాద్ పోలీసులు
- ముంబై పోలీసులమంటూ బెదిరించి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లు
- అపరిచితులకు బ్యాంకు ఖాతాలు ఇవ్వొద్దని పోలీసుల హెచ్చరిక

జయభేరి, హైదరాబాద్ :

డిజిటల్ అరెస్ట్ పేరుతో నగరానికి చెందిన ఒక వ్యక్తిని భయపెట్టి రూ. 1.07 కోట్లు కాజేసిన సైబర్ మోసంలో కీలకపాత్ర పోషించిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు తెలిపారు. నిందితులు ఢిల్లీకి చెందినవారని, వీరు మోసగాళ్లకు బ్యాంకు ఖాతాలను సరఫరా చేస్తూ ఈ నేరానికి సహకరించారని ఆయన వెల్లడించారు. ఇటీవల నగరానికి చెందిన బాధితుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు తాము ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని పరిచయం చేసుకున్నారు. అతని ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌పై మనీ లాండరింగ్ కేసు నమోదైందని, వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. విచారణ పేరుతో "డిజిటల్ అరెస్ట్" చేసి,



## ఏప్రిల్ లో తెలంగాణ జాగృతి

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరికొత్త రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 11 :

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మరో కీలక మలుపు తిరగబోతోంది. గత కొంతకాలంగా మౌనంగా ఉంటూనే తన వ్యూహాలకు పదును పెట్టిన మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరికొత్త రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టబోతున్నారు. తన స్వచ్ఛంద సంస్థ 'తెలంగాణ జాగృతి'ని

...మిగతాది 2 లో

## శివకుమార్ పట్టాభిషేకానికి ముహూర్తం ఫిక్స్?

- కన్నడ రాజకీయాల్లో భూకంపాన్ని సృష్టిస్తోంది

జయభేరి, బెంగళూరు, ఫిబ్రవరి 11 :

కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఇప్పటివరకూ తెర వెనుక సాగిన సీఎం మార్పు చర్చలు ఇప్పుడు బాహాటంగా రోడ్డుపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి



2 లో

TELANGANA RISING GLOBAL SUMMIT

## స్మార్ట్ డిజిటల్ లాజిస్టిక్ కేంద్రాలు

- రేవంత్ సర్కార్ 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో ముందుకెళ్తోంది

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 11 :

తెలంగాణలో కొత్తగా 12 లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రచిస్తోంది. రోడ్డు, రైలు, విమాన మార్గాలతో వీటిని కనెక్ట్ చేయనున్నారు. ఈ మేరకు సర్కార్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో డ్రై పోర్టులు, గిడ్డంగులుగా

...మిగతాది 2 లో

# మున్సిపల్ ఎన్నికలను పరిశీలించిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు

- ఎన్నికల ఏర్పాట్ల గురించి కమిషనర్ కు వివరించిన డీసీపీ శిరీష
- ఎన్నికల బందోబస్తులో ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 11 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో వాడి వేడిగా మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘర్షణలు జరగకుండా భారీగా ముందస్తు పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు.బుధవారం షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ; ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు చేశామని ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. షాద్ నగర్ కు తనకి ఉన్న గొప్ప సంబంధాన్ని ఆయన వివరించారు. గతంలో మహబూబ్ నగర్ జిల్లా కు ఎస్పీగా తాను విధులు నిర్వహిస్తున్నప్పుడు జిల్లాలో షాద్ నగర్ నియోజకవర్గం ఒక ప్రత్యేకతగాఉండేదని,ప్రస్తుతం గతానికి నగరం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. నగరానికి నలుదిక్కులు ప్రపంచంలో నంబర్ వన్ యోగా కేంద్రం కన్హశాంతి వనం, అదే విధంగా సింబాయాసిస్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు, పెద్ద సంఖ్యలో కంపెనీలు చదువుతో పాటు ఉపాధికి నగరంలో మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ ను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని కమిషనర్ అన్నారు. జర్నలిస్టులను ఆప్యాయంగా పలకరించిన కమిషనర్.



**ఎన్నికల పోలింగ్ వివరాలు కమిషనర్ కు వివరించిన డీసీపీ శిరీష..**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ వివరాలు కమిషనర్ సుధీర్ బాబుకు వివరించిన డీసీపీ శిరీష. నగరంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భారీ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలీసు సిబ్బందితో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని అన్నారు. వికలాంగులకు ప్రత్యేకమైన వీల్ చైర్ లు ఏర్పాటు చేశామని ప్రశాంతవంతమైన వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని వివరించారు. ఎన్నికల సిబ్బంది కూడా అన్ని విధాలుగా నిఘా సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీపీతో పాటు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ డిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తాణం గురుకుల కళాశాలలో కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభించిన విశాఖ ఫార్మసిటీ ఎండి

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలంలో తానం గురుకుల కళాశాలలో బుధవారం రాంకీ ఫౌండేషన్ మరియు ఫౌండేషన్ ఫర్ రీజెలయన్స్ సహకారంతో ఆధునికరించిన ఫిజిక్స్ ల్యాబ్ మరియు కొత్తగా బయాలజీ ల్యాబ్ లను విశాఖ ఫార్మాసిటీ ఎండి పి.పి.లాల్ కృష్ణ ,ఎఫ్ ఎఫ్ ఆర్ డైరెక్టర్ స్మామాట్ కుమార్ బసక్ ముఖ్య అతిథులుగా పాల్గొని సంయుక్తంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి.పి లాల్ కృష్ణ గ మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సముదాయాలను సక్రమంగా నిర్వహిస్తూ దీర్ఘకాలికంగా ఉంచవలసిన బాధ్యత సిబ్బంది మరియు కమిటీ సభ్యులదే అన్నారు. అనంతరం డైరెక్టర్ స్మామాట్ కుమార్ బసక్ మాట్లాడుతూ సుమారు 780 మంది బాలికలు చదువుతున్న ఈ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు పుస్తక పఠనం మీదనే కాకుండా ప్రయోగాలపై కూడా ప్రావీణ్యం సంపాదించినప్పుడే వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు తమ అభ్యర్థన మేరకు సైన్స్ ల్యాబ్ లను మంజూరు చేసిన రాంకీ మరియు ఎఫ్ 1ఎఫ్ఆర్ సంస్థలకు ప్రిన్సిపల్ రమామోహిని ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైలా జగన్నాధ రావు, విద్యా కమిటీ అధ్యక్షుడు,రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్ , రామ్ కి ఫౌండేషన్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**జయభేరి, పరవాడ:**




పరవాడ మండలంలో పరవాడ ఫార్మాసిటీ లో ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఫార్మాసిటీ విజయ్ శ్రీ దగ్గర నుండి బైక్ ర్యాలీ ఐఓసీ మీదగా తానం చెక్పోస్ట్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మికులకు నష్టం కలుగజేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. 2025 నవంబర్ 21 భారత కార్మిక వర్గానికి ఒక్క చీకటి దినం అన్నారు. ఆరోజు నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని నినాదాలు చేస్తూ బైక్ యాత్ర కొనసాగించారు.

అనంతరం ఐఓసీ దగ్గర జరిగిన సభా కార్యక్రమంకి సిఐటియు నాయకులు పి వెంకట్రావు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో కాండ్రేగుల ధారబాబు, పి చిన్నారావు, ఏ రాజా, చిరంజీవి, ముత్యాలు, కృష్ణ, అప్పారావు, సత్తిబాబు, రాము, పైడ్రాజు, కన్నబాబు, నాగేష్, తదితర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# స్వ పరిపాలన దినోత్సవం జిల్లా పరిషత్ హై స్కూల్

**జయభేరి, చందంపేట :**




చందంపేటలో జరిగిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులంతా ఉపాధ్యాయులుగా ప్రజాప్రతినిధులుగా ఆఫీసర్స్గా తమ పాత్రలను సమర్థవంతంగా నిర్వహించినారు. కే సందీప్ చీఫ్ మినిస్టర్ గా దేవేందర్ హెడ్మాస్టర్ గా ఏ మౌనిక జెడ్పి చైర్మన్గా ఎన్ ప్రభాస్ ఎమ్మెల్యేగా గంగోత్రి, జెడ్పి సీఈవోగా కే సుస్మిత హోం మినిస్టర్ గా జీ నర్మదా కలెక్టర్గా జి నందిని విద్యాశాఖ అధికారిగా ఎం ధనలక్ష్మి విద్యాశాఖ మంత్రిగా ఏ కావ్య ఎంఈఓగా వ్యవహరించారు చీఫ్ మినిస్టర్, హోమ్ మినిస్టర్ లు కాన్వాయ్ తో చందంపేట గ్రామంలో నుండి పాఠశాలకు వస్తున్న క్రమంలో ప్రజలంతా ఆసక్తిగా తిలకించారు.

ముగింపు కార్యక్రమంలో వివిధ స్థాయిలలో పాల్గొన్న విద్యార్థులందరూ తమ అనుభవాలను వివరించినారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి లీలారాణి మాట్లాడుతూ పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు జీవితంలో ఇవి మరపురాని అనుభవాలని, జీవితాంతం గుర్తుంటాయని అదే విధముగా కష్టసుఖాలను తెలుసుకుంటారని, ఉపాధ్యాయులు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తిస్తారని విద్యార్థులకు ఆశీస్సులను అందజేసినారు. తదుపరి మమెంటు ప్రధానం చేసి పాల్గొన్న అందరి విద్యార్థులకు పార్టిసిపెంట్ ప్రైస్ లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల చైర్మన్ రాధమ్మ ఎం చంద్రశేఖర్ గోవిందు కొండయ్య జోసెఫ్ చౌదరి రామచంద్రు విజయ డాక్టర్ వెంకట్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



# అందరికీ ధన్యవాదాలు

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గత పదిహేను రోజులుగా దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర, బూత్పూర్, కొత్తకోట, మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,నాయకులకు, ఇంచార్జ్ లకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. అలాగే ఈ రోజు ఓటింగ్‌లో పాల్గొన్న దేవరకద్ర, బూత్పూర్, కొత్తకోట, మున్సిపాలిటీ ఓటరు మహాశయులకు కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు శ్రమించిన నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బైక్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**జయభేరి, మేడ్చల్ :**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తిని బైక్ ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఘట్కేసర్ పోలీసుల వివరాలు ప్రకారం ఎన్ ఎఫ్ సి నగర్ బ్రిడ్జి సమీపంలో హైదరాబాద్ వైపు నేషనల్ హైవే ల్ పై చెత్త ఏరుకుంటున్న ఒక గుర్తు తెలియని వ్యక్తి (50)ని అతివేగంతో బైకు ఢీకొట్టడంతో అతనికి తలకు ఇతర శరీర భాగాలపై గాయాలు అయ్యాయి. బాధితుడిని 108 వాహనంలో గాంధీ హాస్పిటల్ నకు తరలించి, MLC No. 79408, చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బైకును వేగంగా నడిపిన రైడర్ నితిన్ పై పోలీసులు కేసు నమోదు చేసారు.



# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి11:**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ యాదగిరిగుట్టలో ప్రశాంతంగా ముగిసింది. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 89.85 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 12 వార్డులకుగానూ ఒక వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డుల్లో పోలింగ్ జరిగింది. 11 వార్డుల్లో మొత్తం 12,718 ఓట్లు ఉండగా 11,428 ఓట్లు పోలైనట్లు తెలిపారు. కాగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని కొత్త గుండ్లపల్లిలోని గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. యాదగిరిగుట్ట మున్సిపల్ వార్డు వారీగా ఓటింగ్ శాతం వివరాలు 1వ వార్డు 84.86%, 2వ వార్డు 90.49%, 3వ వార్డు 93.33%, 4వ వార్డు 87.83%, 5వ వార్డు 90.98%, 6వ వార్డు 92.43%, 7వ వార్డు 90.25%, 8వ వార్డు 90.63%, 9వ వార్డు 90.77%, 11వ వార్డు 85.96%, 12వ వార్డు 89.56 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 11 :**

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థుల ప్రగతి నివేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి మద్యం అలవాట్లపై అవగాహన కల్పించారు. 10 వ తరగతి స్పెషల్ క్లాసులకు హాజరుకాని విద్యార్థులకు రేపటి నుండి తప్పకుండా హాజరు కావాలని అన్నారు. 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల పనితీరుపై సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు బిక్కం సాహెబ్, కచ్చిగళ్ళ మల్లయ్య, వసంత, వార్డు సభ్యులు మనె మహేష్, ఎయ్యముల కనకరాజు, నల్ల మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన సర్పంచులకు సన్మానోత్సవం



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 11 :**

తుర్కపల్లి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచుల ఈసీఐఎల్ లోని కోరల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞాపకతో పాటు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలానికి అతి చేరువలో ఉన్న ఈసీఐఎల్ లోని 50 పడకల మహిళలు, పిల్లల కు అన్ని రకాల వైద్య సేవలు అందించే కోరన్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కర్రే మాధవి కరుణాకర్, గుగులోతు ధూప్సింగు నాయక్, బొత్త రాములు, రాగుల లక్ష్మి, తునికి లక్ష్మీరామిరెడ్డి, దొమ్మాట అనురాధ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 11 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారి జాతర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తుర్కపల్లి 8వ వార్డు సభ్యురాలు తరుణి సుమని శ్రీహరి, బిజెపి నాయకుడు గోగీకర్ శ్రీను కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపసర్పంచ్ హేమలత సాయి మల్లేష్, పూజారి శిగమూగే మల్లయ్య, గుడి పంతులు బ్రహ్మయ్య, మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, శ్రీనివాస్, గుండెబోయిన మల్లేశం ,ఐలేష్, శివలింగం ,గుండెబోయిన భరత్, రాజు, డాక్టర్ బాలయ్య, కసిర బోయిన చంద్రయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవరకద్రలో ప్రశాంతంగా ఎన్నికలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల సరలళిని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయా పోలింగ్ బూత్ ల వద్దకు వెళ్లి పోలింగ్ సరళిని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో 85.51 శాతం పోలింగ్

- 12 వార్డులు,10070 ఓటర్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న 8611 మంది ఓటర్లు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పురపాలికలో బుధవారం జరిగిన ఎన్నికల్లో 85.51 శాతం పోలింగ్ జరిగింది. దేవరకద్ర పురపాలిక వార్డుల వారిగా పోలైన ఓట్లు వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు 843/715,2వ వార్డు 831/641,3వ వార్డు 846/724,4వ వార్డు 805/739,5వ వార్డు 881/737,6వ వార్డు 885/720,7వ వార్డు 820/733,8వ వార్డు 808/695,9వ వార్డు 854/737,10వ వార్డు 824/790,11వ వార్డు 906/737,12వ వార్డు 766/643,దేవరకద్ర మున్సిపాలిటీ 12 వార్డుల్లో మొత్తం 10070 ఓటర్లు ఉండగా 8611 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 85.51 పోలింగ్ శాతం నమోదైంది.

## ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బయలుదేరిన శివ స్వాములు



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 11 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శివమాల స్వాములు మండల కాల శివ దీక్షను పూర్తిచేసుకుని బుధవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కట్కూరి వెంకటేశం, స్వాములు గడ్డమీది రమేష్, గడ్డమీది నర్సింగరావు, వల్లపు అశోక్, గంగాధారి నరసింహులు, గంగరబోయిన శివ, అరిగే శేఖర్, ఎర్ర నవీన్, గంట భాస్కర్, గంగాధరి పవన్, బండారి ఈశ్వర్ సాయి పాల్గొన్నారు.

## వికారాబాద్ లో భద్రత కట్టుదిట్టం

**జయభేరి, వికారాబాద్ :**

వికారాబాద్ మునిసిపల్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పట్టణ సీఐ రఘుకుమార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ రఘుకుమార్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి వ్యక్తికి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న నేపథ్యంలో అక్కడ పారామిలిటరీ దళాలను మోహరించామని తెలిపారు. ఎక్కడా చిన్న సమస్య కూడా తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికల సందర్భంగా దాదాపు 200 మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారని సీఐ రఘుకుమార్ వెల్లడించారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు
# పదవుల కోసం ప్రజలను మోసం

- చందానగర్ లో రాజ్యాంగ నిర్మాత సాక్షిగా పిరాయింపు దారులపై శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ నిప్పులు
- పదవుల కోసం విలువలు తాకట్టు.. స్వలాభం కోసం డివిజన్ల తాకట్టు
- గడువు ముగిసినా పాపం పోదు.. వచ్చే ఎన్నికల్లోప్రజలుకర్రుకాల్చి వాతపెట్టాల్సిందే!
- నాడు అధికారంలో ఉన్న కారులో షికారు.. నేడు అధికారంలో ఉన్న చేతిలో చేయి
- రాజ్యాంగం నుండి తప్పించుకున్నా ప్రజా కోర్టులో శిక్ష తప్పదు




**జయభేరి, శేరిలింగంపల్లి :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, గెలిపించిన ప్రజలకు, పార్టీకి వెన్నుపోటు పొడిచిన కొంత మంది కార్పొరేటర్ల పాపాలకు నిష్కృతి లేదని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. నేటితో కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేత్కర్ విగ్రహం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజ్యాంగం రాసిన మీ సాక్షిగానే.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేసిన ఫిరాయింపుదారులను ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా శిక్షించాలి.

**నాడు కారులో షికారు.. నేడు చేతిలో చేయి!**

బీఆర్ఎస్ పార్టీ టికెట్ పై గెలిచి, రెండేళ్లు పదవిని అనుభవించి, తీరా అధికారం మారగానే నైతిక విలువలను వదిలేసి కాంగ్రెస్ గూటికి చేరడాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. అంబేత్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను వీరు తుంగలో తొక్కారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారడం అంటే.. పరోక్షంగా రాజ్యాంగాన్ని, బాబా సాహెబ్‌ను అవమానించడమే అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్వలాభం కోసమే ఈ జంపింగ్‌లు జరిగాయని, దీనిని ప్రజలెవరూ హర్షించడం లేదని పేర్కొన్నారు.

**ప్రజా కోర్టులో శిక్ష తప్పదు**

అంబేత్కర్ విగ్రహం సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వేడి పుట్టించాయి. నేటితో మీ పదవీ కాలం ముగిసింది, రేపటి నుంచి మీరు కూడా 'మాజీ' లే, ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తారు? అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై, రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించిన ఈ 'మాజీ'లకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**పిరాయింపు దారులను డివిజన్ల నుంచి తరిమికొట్టండి**

అవకాశవాద రాజకీయాలకు పాల్పడిన వారిని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్ళిన వారిని మళ్లీ డివిజన్లలో అడుగుపెట్టనివ్వొద్దు. ఓటు అనే ఆయుధంతో వారికి బుద్ధి చెప్పండి అని బీఆర్ఎస్ నేతలు ప్రజలను కోరారు. ఇలాంటి వారికి టికెట్లు ఇస్తే చిత్తుగా ఓడించేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అంబేత్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

**ముగిసిన అధికారం.. మిగిలిన అపవాదు**

అధికారం శాశ్వతం కాదని, నమ్ముకున్న సిద్ధాంతం, నిలబడ్డ విలువలెప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని, కానీ ఈ ఫిరాయింపు ప్రజాప్రతినిధులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని స్థానిక నేతలు ఎద్దేవా చేశారు.



## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం

**జయభేరి, ఆల్విన్ కాలనీ :**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 91 కి చెందిన అశోక్ (49) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సావిత్రి, లక్ష్మణ్, మహేష్, రవి, సైలేష్, నాగేశ్వరరావు, రాజు కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## నా ఓటు వేరేవాళ్లు వేసారు




**జయభేరి, రంగారెడ్డి ;**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ లోని 15వ వార్డులో క్యామ పారిజాత తన ఓటును వేరేవాళ్ళు వేశారని ఆరోపిస్తోంది.. తన ఓటు ఎవ్వరు వేసారంటూ ఏజెంట్లను నిలదీయగా అప్పటికే నీయొక్క ఓటు వేసారని చెప్పడంతో ఓటరు పారిజాత కంగు తిన్నది. మా గ్రామస్తులే ఏజెంట్లుగా ఉండి కూడా వేరే వాళ్ళతో ఎలా ఓటు వేస్తారని మీడియా తో వాపోయింది. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవాలని ఓటర్లు కోరుతున్నారు

## కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం

**జయభేరి, షాద్ నగర్ :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డులో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. పదో వార్డు వద్ద కాంగ్రెస్ నాయకులు జమ్రద్ ఖాన్ వర్గం, పిల్లి శేఖర్ వర్గాలకు చెందిన కార్యకర్తలు పోలింగ్ కేంద్రం నిషేధాజ్ఞల వెలుపల ఓటర్ల విషయంలో జోక్యం చేసుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాట పెరిగి వివాదానికి దారితీసింది. అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న కేశంపేట సిఐ నరహరి, ఎస్సై విజయ్ తదితర పోలీస్ సిబ్బంది వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఏసీపి లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయకుమార్ ఇరువర్గాలను అక్కడి నుండి చెదరగొట్టారు. ఇలాంటి వివాదాలకు ఉద్రిక్తతకు తావివ్వకుండా శాంతి వాతావరణం నెలకొల్పేందుకు ఇరువర్గాలను దూరం పంపించేశారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. శాంతిభద్రతలకు ఎవరైనా ఆటగాం కల్పించాలని చూస్తే ఎవరిని ఉపేక్షించమని ఏసిపి లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

# వృద్ధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు

- వృద్ధుల అనుభవాలను తెలుసుకున్న విద్యార్థులు
- కాకతీయ విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చౌదర్ పల్లి సమీపంలో ఉన్న కాకతీయ ప్రైవేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ఓ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.

కాకతీయ మోడల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా ఓబులాయిపల్లి సమీపంలో ఉన్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అక్కడ ఉన్న వృద్ధులను పరామర్శించి, వారి అనుభవాల ద్వారా వృద్ధాప్యంలోని తల్లిదండ్రులు వారి పిల్లల నుంచి ఏం ఆశిస్తారో, వారికి దూరంగా ఉంటూ ఎలాంటి మానసిక క్షోభను అనుభవిస్తున్నారో ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.

అలాగే విద్యార్థులు వృద్ధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, వృద్ధులకు ఎలాంటి సేవలు చేయాలో, వారి ప్రేమ అనురాగాలు ఎలా పొందాలో, మొదలైన విషయాలను నేర్చుకున్నారు. వృద్ధాశ్రమ సందర్శనలో భాగంగా కరస్పాండెంట్ గౌని రాయిరెడ్డి ఆదేశాలతో ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా పాఠశాల తరపున వృద్ధులకు ఫలహారాలు పంపిణీ చేశారు. వారు ఆరోగ్యం బాగుండాలని ఆశించారు.

# ప్రజా సేవలో నిరంతరం ముందంజలో నిలిచిన కళ్లెం

- కార్పొరేటర్‌గా 5 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని ప్రజాసేవలో నిరంతరం ముందంజలో నిలిచిన కళ్లెం నవజీవన్ రెడ్డిని కమలానగర్ వాసులు ఘనంగా సన్మానించారు




**జయభేరి, హయత్‌నగర్ :**

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ గత ఐదు సంవత్సరాలలో విశేష అభివృద్ధిని సాధించిందని కాలనీ ప్రజలు పేర్కొన్నారు. కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ, వీధి లైట్లు, మౌలిక వసతులు, పారిశుధ్య పనులు తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలనీ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం రూ.2 కోట్లకు పైగా నిధులు వెచ్చించి ప్రతి సమస్యను ప్రాధాన్యతగా పరిష్కరించారని కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. "మా కాలనీ అభివృద్ధి అంటే కార్పొరేటర్ గా కళ్లెం నవజీవన్ రెడ్డి కృషే కారణం" అంటూ కాలనీ పెద్దలు, మహిళలు, యువత హర్షం వ్యక్తం చేస్తూ శాలువా కప్పి, ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన ప్రేమాభిమానాలు మరియు నమ్మకమే తనకు మరింత సేవ చేయాలనే ప్రేరణనిస్తాయని, కమలానగర్‌ను ఆదర్శ కాలనిగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి రాజ్ కిరణ్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు TV రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సుబ్బా రావు, భరత్ సింగ్, వెంకటేశ్వర్లు, రామారావు, దివాకర్ లింగం, పుష్పాంజలి, మదన్ రెడ్డి, సంగ్రామ్, కిషన్ రావు, వెంకటేష్ గౌడ్, మల్లేశ్వరరావు, జగదీశ్వర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





## నేషనల్ లెవెల్‌లో అల్లు అర్జున్ నామస్మరణ

**'42 రూల్స్' వివాదంతో ఫుల్ ఫోకస్ అయిన ఐకాన్ స్టార్**


టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయికి ఎదిగి బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న హీరోలలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. రాజమౌళి బ్రాండ్ లేకుండానే తనకున్న మార్కెట్, ఫ్యాన్ బేస్‌ను స్వయంగా పరీక్షించుకుని 'పుష్ప 2'తో భారీ విజయాన్ని అందుకోవడం ద్వారా బన్నీ తన పాన్ ఇండియా స్టామినాను మరోసారి నిరూపించుకున్నాడు. ఉత్తర భారతదేశంలో కూడా అపారమైన ఆదరణ సంపాదించుకున్న ఆయన, ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా చర్చనీయాంశంగా మారారు. ఇటీవల సోషల్ మీడియాలో అల్లు అర్జున్‌కు సంబంధించిన '42 రూల్స్' అనే వివాదం ఒక్కసారిగా వైరల్ అయింది. ఆయనను కలవాలంటే అనేక నియమాలు పాటించాల్సి ఉంటుందని, సెట్స్‌లో కఠినమైన ప్రోటోకాల్స్ ఉంటాయని వచ్చిన ప్రచారం అభిమానుల్లో ఆసక్తితో పాటు కొంత అసహనాన్ని కూడా రేకెత్తించింది. అయితే ఈ ఆరోపణలపై వెంటనే అల్లు అర్జున్ టీమ్ స్పందిస్తూ అలాంటి ఎలాంటి రూల్స్ లేవని స్పష్టంచేసింది. అంతే కాకుండా ఆయనతో కలిసి పనిచేసిన పలువురు నటులు, టెక్నీషియన్లు కూడా బన్నీ వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ ఈ వార్తలను ఖండించారు. ఈ వివాదం చెలరేగినప్పటికీ, దీనివల్ల అల్లు అర్జున్ పేరు మాత్రం దేశవ్యాప్తంగా మరింతగా వినిపిస్తోంది. కేవలం సోషల్ మీడియా వరకు పరిమితం కాకుండా నేషనల్ న్యూస్ ఛానళ్లలో, ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్స్‌లో కూడా ఆయన గురించే చర్చ కొనసాగుతోంది. ఒకవైపు 'పుష్ప' ఫ్రాంచైజ్ విజయాలు, మరోవైపు ఈ తరహా వివాదాలు కలిసి బన్నీని నిరంతరం వార్తల్లో నిలిపేలా చేస్తున్నాయి. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అల్లు అర్జున్ ప్రస్తుతం బ్రాండ్‌గా మారిపోయాడని, ఆయనకు సంబంధించిన చిన్న విషయమే అయినా పెద్ద చర్చకు దారితీస్తోందని చెబుతున్నారు. అభిమానుల మద్దతు కూడా ఆయనకు బలంగా నిలుస్తోంది. వివాదాలు వస్తూ పోతున్నా, బన్నీ ఇమేజ్‌పై పెద్దగా ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే, '42 రూల్స్' వివాదం నిజమా కాదా అన్నది పక్కన పెడితే... ప్రస్తుతం నేషనల్ లెవెల్లో అల్లు అర్జున్ పేరు గట్టిగా వినిపించడం మాత్రం నిజం. ఈ చర్చలు ఎక్కడివరకు వెళ్లి ఆగుతాయో చూడాల్సి ఉన్నా, బన్నీ మాత్రం మళ్లీ ఒకసారి దేశవ్యాప్తంగా ఫోకస్‌లోకి వచ్చాడనేది స్పష్టంగా కనిపిస్తోంది.

## ఆరా ఆఫ్ ఉస్తాద్



రానున్న మార్చి నెల పవన్‌కల్యాణ్ అభిమానులకు ప్రత్యేకం. కారణం మార్చి 26నే ఆయన నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ 'గబ్బర్‌సింగ్' తర్వాత హరీశ్‌శంకర్, పవన్‌కల్యాణ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు అంబరాన్ని తాకాయి. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు, తొలిపాట ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్‌లో వేగం పెంచారు. ఇందులో భాగంగా ఈ సినిమాలోని రెండో పాటను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అంటూ సాగే ఈ హై ఎనర్జిటిక్ సాంగ్‌ను చంద్రబోస్ రాయగా, దేవిశ్రీప్రసాద్ స్వరపరిచారు. ఈ నేపథ్యంలో.. హరీశ్‌శంకర్, చంద్రబోస్, దేవిశ్రీప్రసాద్‌ల ఫొటోలు, ఈ ముగ్గురూ పాటలు పాడుకుంటూ ఉన్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీటిని చూసినవారంతా 'ఉస్తాద్ భగత్‌సింగ్'లోని రెండో పాట విడుదలకు చెందిన ముందస్తు సంబరమే ఇదంతా అంటూ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్నది.

## ఆ హీరోనే నాకు హెల్ప్ చేస్తున్నాడు..



హైదరాబాద్ లో పుట్టి పెరిగిన శివాని నాగారం 2024లో అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిందీ అందాల తార. ఇన్ స్టాలో చూసి శివానీని చూసిన దర్శకుడు ఆమెకు సినిమా ఛాన్స్ ఇచ్చాడు. ఇక గతేడాది రిలీజైన లిటిల్ హార్ట్స్ సినిమాతో కుర్రాళ్లకు ఫేవరెట్ గా మారిపోయిందీ అందాల తార. అందులో కాత్యాయని పాత్రలో ఆమె నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఇందులో భాగంగా త్వరలోనే ఆమె హే భగవాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సుహాస్ హీరోగా నటిస్తున్నాడు. అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ తర్వాత మరోసారి హీరో, హీరోయిన్లుగా స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు సుహాస్ శివాని. గోపి అచ్చర తెరకెక్కిస్తోన్న ఈ సినిమా లో వెన్నెల కిశోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ, యాంకర్ స్రవంతి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫిబ్రవరి 20న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో భాగంగా హీరో, హీరోయిన్లు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ శివాని కో యాక్టర్, హీరో సుహాస్ పై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'నాకు సుహాత్‌తో ఇది రెండో సినిమా. వెరీ స్పెషల్ ఈ మూవీ నాకు.. ఎందుకంటే అంబాజిపేట మ్యారేజ్ బ్యాండ్ లో సుహాస్ నాకు అన్ని విషయాల్లో చాలా సపోర్టివ్‌గా నిలిచాడు. నాకు సినిమా ఇండస్ట్రీలో చాలా సపోర్టివ్ పర్సన్ అంటే సుహాసే. అతను నాకు చాలా హెల్ప్ చేశాడు. ఇప్పుడు ఈ సినిమా నాకు చాలా చాలా స్పెషల్. సుహాస్ తో మరో సారి స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా ఉంది' అని చెప్పుకొచ్చింది శివానీ. ప్రస్తుతం ఈ బ్యూటీ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



## నెట్టింట ట్రెండ్ అవుతున్న ముద్దుగుమ్మ..

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా కూతురు ఐశ్వర్య అర్జున్. ఇదివరకు కన్నడలో పలు చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ.. ఇప్పుడు తెలుగు తెరకు పరిచయమయ్యేందుకు రెడీ అయ్యారు. ఆమె 2013లోనే కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టి గుర్తింపు తెచ్చుకుంది. తమిళం, కన్నడ భాషలలో రెండు మూడు సినిమాల్లో నటించిన ఆమె ఇప్పుడు సీతా పయనం మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ఫిబ్రవరి 14న విడుదల కాబోతుంది. ఇదివరకే ఈ చిత్రంపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి అర్జున్ దర్శకత్వం వహించడం విశేషం. తండ్రి దర్శకత్వంలో లవ్ స్టోరీస్ చేయడం కాస్త ఇబ్బంది కలిగించే విషయమే.. అయినప్పటికీ తన తండ్రి ఎంతో సపోర్ట్ చేశారని తెలిపింది ఐశ్వర్య. ప్రస్తుతం ఆమె తన తండ్రితో కలిసి తెలుగులో ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొంటుంది. గ్లామర్ పరంగా.. అటు ట్రెడిషనల్ పరంగా ఈ ముద్దుగుమ్మ ఆకట్టుకుంటుంది. నటన పరంగా ఎలా మెప్పిస్తుందో చూడాలి. గత వారం రోజులుగా ఈ ముద్దుగుమ్మ పేరు సోషల్ మీడియాలో మారుమోగుతుంది. అలాగే ఆమె లేటేస్ట్ ఫోటోస్ సైతం ఆకట్టుకుంటున్నాయి.

## విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పెళ్లి ఉదయ్‌పూర్‌లో .. రిసెప్షన్ సంగతి ఏంటి?





టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ జంటలలో ఒకటైన విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న పెళ్లి వార్తలు మరోసారి సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే వార్తలు సోషల్ మీడియాలో తరచూ వినిపిస్తున్నాయి. కలిసి పలు సినిమాల్లో నటించిన తర్వాత వీరి మధ్య సన్నిహిత్యం పెరిగిందని, ఆ పరిచయం ప్రేమగా మారిందని ఫ్యాన్స్ నమ్మకం. ఇటీవల వీరిద్దరూ సైలెంట్‌గా ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో ఈ జంట పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

తాజా సమాచారం ప్రకారం విజయ్ - రష్మిక వివాహం ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఒక ప్రైవేట్ ప్యాలెస్‌లో జరగనుందని టాక్ వినిపిస్తోంది. ఈ వేడుకకు కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరవుతారని తెలుస్తోంది. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ సినిమా షూటింగ్స్‌తో బిజీగా ఉన్నప్పటికీ, పెళ్లి కోసం ప్రత్యేకంగా గ్యాప్ తీసుకుని ఈ కార్యక్రమాన్ని సింపుల్‌గా కానీ గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. పెళ్లి ఫోటోలు ఎప్పుడొస్తాయా అంటూ ఫ్యాన్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక వివాహం అనంతరం మార్చ్ 4న హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

ఈ రిసెప్షన్‌కు టాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ హీరోలు, దర్శకులు, నిర్మాతలు హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఈవెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ - రష్మిక జంట ఇప్పటికే 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో కలిసి నటించి మంచి కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సినిమాల తర్వాత వీరి ఆన్‌స్క్రీన్ జోడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రస్తుతం మరోసారి ఈ జంట 'రణబలి' అనే ప్రాజెక్ట్‌లో కలిసి నటించబోతున్నట్లు సమాచారం. పెళ్లి తర్వాత కాస్త విరామం తీసుకుని మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పెళ్లి వార్తలపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన ఏదీ రాకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం వీరి వివాహం గురించి ఊహాగానాలు ఆగడం లేదు. నిజంగా ఈ జంట పెళ్లి బంధంలోకి అడుగు పెడుతుందా? లేక ఇది కేవలం రూమరేనా? అన్నది అధికారిక క్లారిటీ వచ్చిన తర్వాతే తేలాల్సి ఉంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**